Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
11-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 1

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వాడివేడిగా మహా సమరం!

- సమస్త బలగాలను మోహరించిన మహాయుతి, ఎంవీఏ కూటములు
- వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ప్రచారం
- పలు రాష్ట్రాల నేతలు రంగంలోకి
- బీజేపీ వెనుకబాటుతో మోదీ సుడిగాలి ప్రచారం.. ఆయన వెంట షా, ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ, :మహారాష్ట్రలో మరో పది రోజుల్లో ఎన్నికలు జరగనుండగా అధికార మహాయుతి కూటమి, ప్రతిపక్ష మహారాష్ట్ర వికాస్ అఘాఢీ (ఎంవీఏ) కూటమి సమస్త బలగాలను మోహరించి గెలుపుకోసం శ్రమిస్తున్నాయి. ఎంవీఏలో శివసేన(ఠాక్రే), ఎన్సీపీ (పవార్), కాంగ్రెస్ పార్టీలున్నాయి. ఆ కూటమి తరపున శరద్ పవార్, శివసేన అధినేత ఉద్ధవ్

2లో



## బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీని నెరవేర్చలే

- 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే
- స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- కులగణనను స్వాగతిస్తున్నాం
- సర్వేకొచ్చేవారిని హామీలపై నిలదీయాలి



# పాలమూరుపై కేసీఆర్ నిర్లక్ష్యం


- ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదు
- ప్రాజెక్టులు పూర్తి చేయనందుకే ఇప్పటికీ వలసలు
- ఇక్కడి ప్రజలకు నిధులివ్వాల్సిన బాధ్యత ఉంది
- కొందరు కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారు
- దయచేసి పాలమూరు అభివృద్ధికి అడ్డుపడకండి
- కుట్రతో కాళ్లలో కట్టెలు పెడితే.. మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారు: సీఎం రేవంత్‌రెడ్డి

2లో


మహబూబ్‌నగర్, :మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపడం వల్లే తెలంగాణ ఉద్యమ భాగస్వామిగా, రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు సీఎంగా పనిచేసే అవకాశం కేసీఆర్‌కు వచ్చిందని.. కానీ, ఆయన ఈ ప్రాంత అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తి కాకపోవడం వల్ల వలసలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఆదివారం ఆయన హాజరయ్యారు. అక్కడ రూ.110 కోట్ల వ్యయంతో 3.7 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఎలివేటెడ్ ఘాట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా పాలమూరు కూలీల చెమటతో కట్టిన ప్రాజెక్టులే ఉంటాయన్నారు.

## కమీషన్ల కోసం రైతుల బలి

ధాన్యం సేకరణలో సర్కారు నిర్లక్ష్యం.. బోనస్ ఎగ్గొట్టేందుకు కొనుగోలు ఆలస్యం: సంజయ్



శంకరపట్నం: బ్రోకర్ల నుంచి కమీషన్లు దండుకునేందుకు రైతుల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం బలి చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. బోనస్ పైసలివ్వకుండా తప్పించుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయకుండా జాప్యం చేస్తోందని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలను నేటికీ పూర్తిగా ప్రారంభించకపోవడం దారుణమన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కొత్తగట్టులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంజయ్ ఆదివారం సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రం వడ్లకు క్వింటాకు రూ.2,300కు పైగా చెలిస్తోందని.. దీనికి రూ.500 బోనస్ చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారు. ఈ సీజన్‌లో 50 లక్షల టన్నుల సన్న వడ్లకు రూ.500 చొప్పున రూ.2,500 కోట్ల బోనస్ చెల్లిస్తామని ప్రగల్భాలు పలికిందన్నారు. ఇప్పటి వరకు రైతులకు నయా పైసా బోనస్ ఇవ్వలేదని మండిపడ్డారు. బోనస్ సంగతి దేవుడెరుగు..? కొనుగోళ్లు లేక విసిగిపోయిన రైతన్నలు ఇప్పటికే 20 లక్షల టన్నుల



## సీఎం అబద్ధాలను ఖండిస్తున్నాం


- మహారాష్ట్రలో ఏ పార్టీకి ప్రచారం చేయం
- హామీల అమలుపై చర్చకు సిద్ధమా?: హరీశ్

2లో

# అహంకారం.. ఆర్భాటం వద్దు

### అందరితో సౌమ్యంగా, గౌరవంగా మెలగండి

- ప్రజలతో మమేకమై బాధ్యతగా పనిచేయండి
- పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి
- నామినేటెడ్ పదవులు పొందినవారికి సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, :'కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టులు పొందిన వారంతా పదవుల్ని బాధ్యతగా భావించాలి. ఎక్కడా పదవీ అహంకారం, హడావుడి ఉండకూడదు. అందరితో సౌమ్యంగా, గౌరవంగా వ్యవహరించాలి. నిజాయితీగా, కష్టపడి పనిచేసి, పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. సింపుల్ గవర్నమెంట్.. ఎఫెక్టివ్ గవర్నెన్స్ అనే మన నినాదాన్ని గుర్తు పెట్టుకుని, ప్రజలతో మమేకం కావాలి' అని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. రెండో జాబితాలో నామినేటెడ్ పదవులు పొందిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం ఆయన ఓ ప్రకటన చేశారు. 'కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టుల

## నయా పెట్టుబడిదారుల నుంచి జార్ఖండ్‌ను రక్షించాలి

- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి
- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో భట్టి విక్రమార్క



హైదరాబాద్: అదానీ, అంబానీ లాంటి నయా పెట్టుబడిదారుల నుంచి జార్ఖండ్ రాష్ట్రానికి విముక్తి కల్పించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జార?ండ్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాని ఆయన ప్రజలను కోరారు. ఆదివారం భట్టి జార్ఖండ్‌లోని రాంఘర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం, చిత్తార్పూర్ బహిరంగ సభలో పాల్గొన్నారు.

## అధికారులను బెదిరిస్తే సుమోటో కేసులు

- వారిపై ఈగ వాలినా బెదిరించిన వారే బాధ్యులు
- ఏ ఆడబిడ్డకు ఇబ్బంది కలిగినా ఊరుకోను
- నేరగాళ్లకు కులమతాలు ఉండవు
- సింగపూర్ తరహా శిక్షలు అమలు చేయాలి
- గతంలో సీఎం పర్యటనల పేరిట చెట్లు నరికారు
- వాల్టా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం
- అమరుల త్యాగాలు వృథా కానివ్వబోమని వ్యాఖ్య



# పాలమూరుపై కేసీఆర్ నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రాంత బిడ్డను సీఎంను చేసిన ప్రజల కోసం కచ్చితంగా నిధులు మంజూరు చేసి.. ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఆలయాలతోపాటు నాడు నెహ్రూ చెప్పినట్లు ఆధునిక దేవాలయాలైన సాగునీటి ప్రాజెక్టులకూ నిధుల ప్రవాహం కొనసాగిస్తామని తెలిపారు. కృష్ణమ్మ తలాపున పారుతున్నా మక్తల్, నారాయణపేట, కొడంగల్ ప్రజలకు చుక్క నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రతిపాదించామని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. చిల్లరమల్లర రాజకీయాల కోసం అపర భగీరథ ప్రయత్నానికి వ్యతిరేకంగా కుట్రలు చేయొద్దని, కాళ్లలో కట్టెలు పెడితే.. మట్టి మనుషుల చెమటలో కొట్టుకుపోతారని బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి హెచ్చరించారు. తనపై రాజకీయంగా కోపం ఉంటే.. మరో రకంగా తీర్చుకోవాలేగానీ.. అభివృద్ధికి అడ్డుపడొద్దని కోరారు. కేసీఆర్ హయాంలో వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నప్పుడు తాము ఏడవలేదని, బాధ అనిపించినా.. ఓర్చుకున్నామన్నారు. ఇప్పుడు తమకు అవకాశం వచ్చిందని, నిధులు మంజూరు చేయాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అయితే, పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు విడుదల చేస్తుంటే కొంతమంది దుర్మార్గులు కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. పాలమూరు ఆత్మగౌరవాన్ని అణచాలని చూస్తే యువత తిరగబడుతుందని స్పష్టం చేశారు. అంతకు ముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసేందుకు సీఎం ఆధ్వర్యంలో అందరం కలిసికట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. కురుమూర్తి స్వామి ఆలయం వద్ద ఎలివేటెడ్ ఘాట్‌రోడ్డుకు రూ.110 కోట్లను కేవలం నెల రోజుల్లోపే మంజూరు చేశామని, వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి రోడ్డును పూర్తి చేస్తామని అన్నారు. సీఎం వెంట మంత్రి దామోదర రాజనర్సింహ, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీహరి ఉన్నారు.

## కమీషన్ల కోసం రైతుల బలి

(మొదటి పేజీ తరువాయి)

వడ్లను మిల్లర్లకు అమ్ముకున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాత కాంగ్రెస్ సర్కారు విజయోత్సవాలు జరుపుకోవాలని చెప్పారు. రాష్ట్రంలోని ఆలయాలపై వరుస దాడులు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దేవాలయాలపై దాడులు చేస్తున్న వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

**రాకేశ్‌కు వైద్య ఖర్చులు అందిస్తా..**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రంగయ్యపల్లికి చెందిన వికలాంగ విద్యార్థి గూళ్ల రాకేశ్ వైద్యానికి అయ్యే ఖర్చులను భరిస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారు. ఆదివారం రంగయ్యపల్లిలో రాకేశ్‌ను కలిసి మాట్లాడారు. అతడికి త్రిచక్ర వాహనాన్ని అందిస్తానని చెప్పారు. అలాగే గ్రామంలో ఇటీవల పిడుగుపడి పెద్ద మొత్తంలో ఆస్తిం నష్టం జరిగిన ఓ కుటుంబాన్ని సంజయ్ పరామర్శించారు.

## వాడివేడిగా మహా సమరం!

(మొదటి పేజీ తరువాయి)

ఠాక్రేతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇటీవలి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం త్రుటిలో తప్పిపోవటంతో మహారాష్ట్రను ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోవద్దని కాంగ్రెస్ అన్ని జాగ్రత్తలూ తీసుకుంటోంది. దీంట్లో భాగంగానే తమ పార్టీ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్, కర్ణాటకల నుంచి సీఎంలు, డిప్యూటీ సీఎంను రప్పించి.. ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ గ్యారెంటీల అమలు గురించి ప్రజలకు చెప్పిస్తోంది. కాంగ్రెస్ రాష్ట్రాల్లో హామీలను అమలు చేయటంలేదన్న ప్రధాని మోదీ తదితర బీజేపీనేతల ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ ఈ వ్యూహరచన చేసింది. కాగా, ప్రచారపర్వంలో ఎంవీఏకు దీటుగా మహాయుతి నేతలు నితిన్ గడ్కరీ, దేవేంద్ర ఫడణవీస్, ఏక్‌నాథ్ షిండే ప్రచారం చేయలేకపోతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మహాయుతిలో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్‌పవార్) పార్టీలున్నాయి. రాష్ట్రంలో బీజేపీకి పెద్ద దిక్కైన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ విదర్భ ప్రాంతంలో తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తుండగా, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్.. తన నియోజకవర్గం నాగ్‌పూర్ సౌత్ వెస్ట్‌లో విజయం కోసం చెమటోడుస్తున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ తరఫున ప్రచారం చేసే గట్టి స్థానిక నేతలెవరూ లేని పరిస్థితి నెలకొనడంతో ప్రధాని మోదీ శుక్రవారం నుంచి స్వయంగా రంగంలోకి దిగారు. ఆయనతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉత్తర మహారాష్ట్రలోని ధులే సభతో ప్రచారానికి శ్రీకారంచుట్టిన మోదీ.. సుడిగాలిలా పలు బహిరంగ సభలు, రోడ్ షోలలో పాల్గొనడంతో మహాయుతికి ఊపు వచ్చింది. ఇప్పటి వరకూ నాగ్‌పూర్, నాసిక్, నాందేడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించిన మోదీ.. ఆర్టికల్ 370 రద్దును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని, సామాజిక న్యాయం గురించి మాట్లాడుతున్న ఆ పార్టీ గతంలో అంబేద్కర్‌ను అవమానించిందన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును సైతం కాంగ్రెస్ అవమానించిందన్నారు. మరఠ్వాడాలో రైతుల సమస్యలకు గత కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలే కారణమన్నారు. మరోవైపు 'విడిపోతే హతమవుతాం' అంటూ హిందువులను ఉద్దేశించి యోగి చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. లోక్‌సభ ఎన్నికల్లో మహాయుతి ఆశించిన ఫలితాలు సాధించకపోవటానికి కారణం వోట్ జిహాద్ అంటూ ఫడణవీస్ చేసిన వ్యాఖ్యలపైన ఎన్నికల సంఘం సీరియస్ అయ్యింది. మరోసారి ఆ విధంగా మాట్లాడితే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించింది. లోక్‌సభ ఎన్నికల్లో ముస్లింలు ఎంవీఏ కూటమికి ఓట్లు వేశారన్న సంగతిని చెప్పటానికి ఫడణవీస్ వోట్ జిహాద్ అనే పదం వాడారు. ముస్లింలకు 10% రిజర్వేషన్ కల్పిస్తే ఎంవీఏకు మద్దతిస్తామంటూ ఉలేమా కౌన్సిల్ చేసిన ప్రతిపాదననూ బీజేపీ వివాదాస్పద అంశంగా మారుస్తోంది. దీనిపై కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షుడు నానా పటోలే స్పందిస్తూ.. ఇది పచ్చి అబద్ధమని, తాము ఆ డిమాండ్‌కు అంగీకరించలేదన్నారు.

## జార ండ్‌ను దోచుకున్న సోరెన్ సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

దోచుకున్నారని మండిపడ్డారు. దీంతో ఆయా పార్టీల నేతల వద్ద భారీగా నగదు చేరిందన్నారు. ఈ నగదంతా వారి వద్దకు ఎలా వచ్చిందని ప్రశ్నించారు. ఇదంతా ప్రజల నుంచి దోచుకున్నదేనని ప్రధాని మోదీ తెలిపారు. అలాగే 2014 అనంతరం జార?ండ్ రాష్ట్రానికి భారీగా నిధులు కేటాయించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాని మోదీ గుర్తు చేశారు. గత యూపీఏ హయాంలో కేవలం రూ. 80 వేల కోట్ల నిధులు మాత్రమే జార?ండ్ రాష్ట్రానికి కేటాయించిందని గుర్తు చేశారు. కానీ తమ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో ఈ రాష్ట్రానికి తమ ప్రభుత్వం రూ.3 లక్ష కోట్లు కేటాయించిందని వెల్లడించారు. తద్వారా జార?ండ్‌కు కేంద్రంలోని తమ ప్రభుత్వం మద్దతుగా నిలిచిందని ఆయన సోదాహరణగా వివరించారు. జార?ండ్ రాష్ట్రాభివృద్ధికి బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీక్‌తోపాటు రిక్రూట్‌మెంట్ మాఫియా చేస్తున్న ఆగడాలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ వివరించారు.





## అధికారులను బెదిరిస్తే సుమోటో కేసులు

అమరావతి, : విధి నిర్వహణలో ఉన్న పోలీసు అధికారులను బెదిరిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అధికారులకు ఇంకోసా రి హెచ్చరికలు వంటివి చేస్తే సుమోటోగా చర్యలు తీసుకుని, కేసులు పెడతామన్నారు. అధికారులపై ఈగ వాలినా, చిన్న గీత పడినా బెదిరింపులకు దిగిన వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రిటైర్ అయినా, సప్త సముద్రాలు దాటినా ఐపీఎస్ అధికారులే లక్ష్యంగా గత ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యల ను సుమోటోగా స్వీకరిస్తామని జగన్‌ను ఉద్దేశించి అన్నారు. ఆదివారం గుంటూరులోని అరణ్యభవన్‌లో జరిగిన రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి, అటవీ అమర వీరుల కుటుంబసభ్యులను సన్మానించారు. పవన్ ప్రసంగిస్తూ... "తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు సప్త సముద్రాల ఆవ ల ఉన్నా వదలమని గత ముఖ్యమంత్రి అంటున్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులను బెదిరిస్తే ఊరుకునేది లేదు. కర్తవ్య నిర్వహణలో ఉన్న అధికారులు ఎవరూ బెదిరింపులకు బెదిరిపోరు. 20 ఏళ్లు తమ ప్రభుత్వం ఉంటుందని మభ్య పెట్టి గత ప్రభుత్వంలో పోలీసు అధికారులతో తప్పిదాలు చేయించారు. రోడ్డు మీద నిరసనను చూస్తున్న మహిళలపై కూడా హత్యాయత్నం కేసులు పెట్టారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పు డు పోలీసులు ఎన్నిసార్లు ఇబ్బంది పెట్టినా బాధ్యతగా వ్యవహరించమని కోరామే తప్ప.. ఏనాడూ అంతు చూ స్తామని మాట్లాడలేదు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి అధికారులను బెదిరిస్తూ వ్యాఖ్యలు చేయడం తప్పు. మీరు ఇంట్లో కూర్చుని రోడ్డు మీద ఆడబిడ్డల సంరక్షణ లేదని విమర్శలు చేస్తున్నారు. ఆడబిడ్డలపై దాడులు ఎప్పు డు మొదలయ్యాయి? రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉన్మాదులు ఎందుకిలా పేట్రేగిపోతున్నారు? గత ప్రభుత్వంలో పాలకులు బాధ్యతా రాహిత్యంగా నోటికి వచ్చిందల్లా మాట్లాడేశారు. నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం సతీమణిని తిట్టారు. ఇళ్లల్లోకి వచ్చి బిడ్డలను రేప్ చేస్తామని మాట్లాడారు. పాలించే నాయకులే ఇష్టారాజ్యంగా మాట్లాడితే.. క్రిమినల్స్‌కు తప్పు లు చేసినా పర్వాలేదన్న ధైర్యం వస్తుంది. సామాజిక మార్పుతోనే ఆడబిడ్డలపై అఘాయిత్యాలు ఆగుతాయి. నా కళ్ల ముందు ఏ ఆడబిడ్డకి ఇబ్బంది కలిగినా చూస్తూ ఊరుకోను. పోలీసులు కూడా ఫిర్యాదు చేసిన వారిని క్రిమినల్స్ గా చూడొద్దు. నేరం మీద ఫిర్యాదు చేసేందుకు వెళ్తే పోలీసులు ఇబ్బంది పెడతారన్న ఆలోచన రాకూడదు. నేరగాళ్లకు కులమతాలు ఉండవు. ఎన్ని చట్టాలు తెచ్చి నా వాటిని అమలు చేసే వ్యక్తుల్లో చిత్తశుద్ధి లేకపోతే ఫలితం ఉండదు. నిర్భయ కేసు తర్వాత కూడా అలాం టి ఘటనలు పునరావృతం అవుతున్నాయి. సింగపూర్ తరహా శిక్షలు అమలు చేయాలి. సంఘ విద్రోహ చర్యల కు పాల్పడి కులాల వెనుక దాక్కుంటామంటే కుదరదు. ఏ కులం అయినా, మతం అయినా తప్పు చేస్తే శిక్షించి తీరాలని ముఖ్యమంత్రి, డీజీపీకి చెప్పాం. ఆడబిడ్డల సంరక్షణకు ముందుగా చుట్టుపక్కన వారి పర్యవేక్షణ ఉండాలి. పూంచ్ సెక్టార్ మాదిరి విలేజ్ డిఫెన్స్ సిస్టం ఉండాలి. ప్రాంతాల వారీగా యువత, పెద్దల కలయిక తో డిఫెన్స్ కమిటీలు ఏర్పాటు కావాలి. విద్యాలయాల్లో నిరంతరం స్వీయ రక్షణ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నాం" అని పవన్ అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పర్యటనల పేరుతో రోడ్ల పక్కన చెట్లను ఇష్టారాజ్యంగా నరికేశారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యలు పర్యావరణ సమతుల్యతను దెబ్బతీశాయని, ఈ వ్యవహారంలో వాల్టా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. చెట్ల నరికివేతపై చర్యలు మొదలు పెడితే వైసీపీలో చాలామంది నాయకులు ఊచలు లెక్కపెట్టాల్సి ఉంటుందన్నారు. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించిన అటవీ అమర వీరుల త్యాగాలను వృథా కానివ్వమని చెప్పా రు. అటవీ రక్షణలో ఒక ఐఎఫ్ఎస్ అధికారితో పాటు 23 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.

## బీసీలకు కాంగ్రెస్ ఒక్క హామీనీ నెరవేర్చలే

వరంగల్/: బీసీలను వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏడాది కిందట కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఓట్ల కోసం దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ఒక్క బీసీ డిక్లరేషన్ హామీ అయినా అమలు చేసిందా? అని ప్రశ్నించారు. ఆదివారం హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కులగణన పూర్తయిన తరువాత, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తాము కులగణనను సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. 42% రిజర్వేషన్లు అమలు చేయాలని ఇంటింటి సర్వేకు వచ్చే అధికారులను, ప్రజాప్రతినిధులను నిలదీయాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో తెలంగాణ రైతులకు పంటపై బోనస్ రూ.500లు ఇస్తున్నామని రేవంత్‌రెడ్డి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.దఏ ఒక్క రైతుకైనా రూ.500ల బోనస్ ప్రభుత్వం ఇచ్చినట్లు నిరూపిస్తే తాము రాజీనామాలకు సిద్ధమని సవాల్ చేశారు. ఒక్క బీసీకైనా వడ్డీ లేని రూ.10లక్షల రుణం ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఐదేళ్లలో బీసీల సంక్షేమం కోసం ఏటా రూ.20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్.. తొలి ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.8వేల కోట్లే ప్రకటించిందని, అవికూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని విమర్శించారు. సర్పంచులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించాలని ఆందోళన చేస్తుంటే దుర్మార్గంగా అరెస్టులు చేయటం ఏమిటని ప్రశ్నించారు. బీసీ వెల్ఫేర్‌తో పాటు ఎంబీసీలకు మరో మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, తన క్యాబినెట్‌లో 18మంది మంత్రులను భర్తీ చేసుకునే చేతకాని సీఎం రేవంత్‌రెడ్డి అని, కొత్త మంత్రిత్వశాఖను ఏర్పాటు చేస్తా.. అంటే ఎవరు న మ్ముతారని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు ఇవ్వాలని అడిగితే ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడులు చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, అబద్ధాల సీఎంను బీఆర్ఎస్ తరుపున నిలదీస్తూనే ఉంటామన్నారు. ప్రభుత్వం ఏం సాధించిందని విజయోత్సవాలకు ఏర్పాటు చేస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలపైన తాము కూడా వారోత్సావాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి బాంబుల శాఖ ఇచ్చారేమో.. ఆయన రోజుకో బాంబు పేల్చుతానంటున్నారని, ఆ బాంబు కాంగ్రెస్ మంత్రుల్లో ఎవరిపైన పేలుతుందో అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 'ఎంతమంది నేత కార్మికులు చనిపోతే ముఖ్యమంత్రి, ప్రభుత్వానికి బుద్ధి వస్తుంది. ఎంతమంది ఆత్మహత్యలు చేసుకుంటే సిగ్గువస్తుంది. భేషజాలు వదిలిపెట్టు. సిరిసిల్లలో నేను ఎమ్మెల్యేగా ఉండడం ఇబ్బంది ఐతే, ఇక్కడి ప్రజలపై ప్రేమ కలగడం లేదంటే రేపే ఎమ్మెల్యే పదవిని వదిలేస్తా' అని కేటీఆర్ అన్నారు.

## అహంకారం.. ఆర్భాటం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా మంచి అవకాశాలు పొందారు. మనది పొలిటికల్ గవర్నెన్స్ అనే విధానం అని చెప్పాం. అంటే ప్రజలకు చేసే మంచిలో మీరూ భాగస్వాములు కావడమే. తద్వారా మరింత కచ్చితత్వంతో, క్షేత్రస్థాయి పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు సేవ చేసే అవకాశం ఏర్పడుతుంది. అందుకే మీకొచ్చిన పదవులను బాధ్యతగా భావించి, ప్రజల కోసం పని చేయాలి. పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి' అని సీఎం సూచించారు. 'కష్టపడిన వారికి న్యాయం చేయాలనే అంశం ప్రాతిపదికగా ముందుగా మిమ్మల్ని ఎంపిక చేశాం. పార్టీ కోసం మీ పోరాటం, కష్టం, త్యాగం, పనితీరు, విధేయత, క్రమశిక్షణ ఆధారంగా ఈ ఎంపికలు జరిగాయి. తీవ్ర ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులిచ్చాం. గత ప్రభుత్వ దాష్టీకాలను ఎదుర్కొని, ఐదేళ్లు ధైర్యంగా నిలబడినవారికి ప్రాధాన్యం ఇచ్చాం. ఎన్ని సవాళ్లు వచ్చినా నిలబడి పోరాటం చేసిన వారికి, మహిళలు, యువతకు నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు కల్పించాం. బూత్ స్థాయి కార్యకర్తలకు రాష్ట్రస్థాయి పదవులు ఇచ్చే ఏకైక పార్టీగా టీడీపీ నిలుస్తుంది. చాలామంది బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ, వార్డు అధ్యక్షులకు రాష్ట్రస్థాయి పదవులిచ్చాం. రానున్న రోజుల్లోనూ మరిన్ని పదవులిస్తాం. గత ఐదేళ్లు పార్టీ కార్యక్రమాల నిర్వహణలో, పార్టీ సభ్యత్వ నమోదులో, పార్టీ నిర్దేశించిన ఇతర లక్ష్యాలను చేరుకున్న వారికి నామినేటెడ్ పదవులిచ్చాం. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే ఎక్కడో మారుమూల గ్రామంలో ఉన్నవారికీ పదవి లభిస్తుందనేది నేటి ఈ పోస్టుల భర్తీ ద్వారా మరోసారి అందరికీ అర్థమైంది. రానున్న రోజుల్లో ఇంకా చాలామందికి ఆయా కార్పొరేషన్ డైరెక్టర్లుగా, ఇతర పదవులిస్తాం. పదవులు వచ్చిన నాయకులు, యువత రెండేళ్ల పదవీ కాలాన్ని సమర్థంగా ఉపయోగించుకుని, ప్రజల కోసం నిజాయితీగా, కష్టపడి పని చేయడం ద్వారా రానున్న రోజుల్లో రాజకీయంగా మరింత ఎదగడానికి ఆస్కారం ఏర్పడుతుంది' అని సీఎం పేర్కొన్నారు. కాగా నామినేటెడ్ పదవుల మొదటి జాబితాలో 20 చైర్మన్ పోస్టులు, ఒక వైస్ చైర్మన్ పోస్టు భర్తీ చేసిన చంద్రబాబు.. 30వేల దరఖాస్తులను స్వయంగా పరిశీలించిన తర్వాత రెండో జాబితాలో ఏకంగా 60 మందికి చైర్మన్ పదవులు, ఇద్దరి కేబినెట్ హోదాతో సలహాదారు పోస్టులు ఇచ్చారు.

## సీఎం అబద్ధాలను ఖండిస్తున్నాం

హైదరాబాద్, : అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఇక్కడ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చిందంటూ మహారాష్ట్ర ప్రజలను సైతం మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. అక్కడి ప్రజలకు సీఎం చెప్పిన అబద్ధాలను ఖండిస్తున్నామన్నారు. ఆదివారం తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహారాష్ట్రలో బీఆర్ఎస్ పార్టీకి గ్రౌండ్ ఏర్పాటు చేసుకోలేదు కాబట్టి.. అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం లేదని పేర్కొన్నారు. అదే సమయంలో ఏ పార్టీకి కూడా అనుకూలంగా కానీ.. వ్యతిరేకంగా కానీ.. అక్కడికి వెళ్లి బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేయబోమన్నారు. రైతుందరికీ రుణమాఫీ చేశామంటూ సీఎం రేవంత్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మండిడ్డారు. కాంగ్రెస్ అధికారిక వెబ్‌సైట్ లో అబద్ధాలు పెట్టారని.. తెలంగాణలో అమలు చేయ ని పథకాలను సైతం గొప్పగా అమలు చేస్తున్నట్లు మహారాష్ట్ర పత్రికల్లో ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. హామీల అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని సీఎంకు సవాల్ విసిరారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడమే కాకుండా.. తెలంగాణ డబ్బులను అక్కడికి తరలిస్తున్నారని ఆరోపించారు. సీఎం ఎన్నికల ప్రచారంలో ఉంటూ.. మంత్రులు కొందరు ఇతర రాష్ట్రాలకు, మరికొందరు విదేశీ పర్యటనల్లో బిజీగా ఉండి పాలనను గాలికి వదిలేశారని ఆయన విమర్శించారు.

# నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ ని కలిసిన బిఎస్పి పార్టి నాయకులు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి నవంబర్ 10 :** నర్సాపూర్ కి కొత్తగా వచ్చిన ఆర్డీఓ మహిపాల్ ని బిఎస్పి పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇక్కడ పనిచేస్తున్న జగదీశ్వర్ రెడ్డి కందుకూరు రెవెన్యూ డివిజన్ కి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహిపాల్ హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ నుండి బదిలీ పై వచ్చారు. కొత్తగా వచ్చిన ఆర్డీఓ మహిపాల్ కి ఎన్నో సవాళ్లు పొంచి ఉన్నాయి. రీజినల్ రింగు రోడ్డు, కొండపోచమ్మ కాలువ బాధితుల రూపంలో పలు సవాళ్ళను ఎదురుకోవాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో బిఎస్పి పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు తాళ్ళ జనార్ధన్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆర్డీఓ దృష్టికి బిఎస్పి నాయకులు తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు సిద్ది రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి గౌడ్, నియోజకవర్గ ఇంచార్జి కుతాడి నర్సింలు, ప్రధాన కార్యదర్శి కె. పవన్ కుమార్, బిఎస్పి సీనియర్ నాయకుడు శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.





## మెడిసిన్ ఇంజనీరింగ్ సీట్లు సాధించిన.విద్యార్థిని విద్యార్థులను అభినందించిన. ధర్మపురిఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంతా కుమారి దంపతులు !

**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి కళాశాలకి మెడిసిన్ ఇంజనీరింగ్ సీట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివి మెడిసిన్ ఇంజనీరింగ్ సీట్లు సాధించిన పలువు రు విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ధర్మపురి నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ - కాంతా కుమారి దంపతులు అభినందించారు కట్కూరి మహేందర్ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మల్ లో ఎంబిబిఎస్ సీటు సాధించగా నల్ల పల్లవి జేఎన్టీయూ మంథని, కోడిపెల్లి సోనీ జేఎన్టీయూ జగిత్యాల, మద్దెల నరేందర్ జేఎన్టీయూ మంథని, బుర్ర వనిత సీఎంఆర్ హైదరాబాద్ పొలాస చైతన్య శ్రీ హిందూ ఇంజనీరింగ్ కళాశాల హైదరాబాద్ సీట్లు సాధించారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఏనుగుల మల్లయ్య గారు అధ్యాపకులు ఎం. బాలరాజు, ఎం. తిరుపతి పి. లక్ష్మణ్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామ సమీపంలో గల ఫ్లై ఓవర్ సమీపంలో ఎన్ హెచ్ 65 రోడ్డు ప్రమాదం జరగడంతో ఒకరు మృతి చెందడం జరిగింది వివరాల్లోకి వెళితే విజయవాడ నుండి హైదరాబాదు వైపు వెళ్తున్న టీఎస్ 11 ఈడబ్ల్యూ 8711 నెంబర్ కీయ కార్ డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్త గా నడుపుతూ కోల్ల రఘ నాథ్ గుప్త ను ఢీకొట్టగా బలమైన గాయాలు కాగా మృతుడు అక్కడికక్కడే మరణించాడు, మృతి చెందిన వ్యక్తి హైదరాబాద్ దిల్సుఖ్నగర్ కు చెందిన కొల్ల రంగనాథ్ గుప్త వయస్సు:43, సెక్యూరిటీ గార్డ్ మృతి చెందిన వ్యక్తి యొక్క మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నలగొండ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించినట్టు ఎస్సై ధర్మ తెలిపారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలి:ఆమ్ఆద్మీ పార్టీ డిమాండ్

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్నందున కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కిచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని ఆమ్ఆద్మీపార్టీ ఖమ్మం జిల్లా కమిటీ కోరింది.ఆదివారం స్థానిక నేలకొండపల్లి లో ఆప్ జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు అద్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఏడాది కావస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఒకటి, రెండు విషయాలు మినహాయించి చేసిన వాగ్దానాల అమలులో వైఫల్యం కనిపిస్తుందని అన్నారు . ఖమ్మం జిల్లా లో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటు వాగ్దానం వెంటనే అమలు పరచాలని కోరారు.రుణ మాఫీ ప్రక్రియ లో జాప్యం తగదని పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకూరెండులక్షల రూపాయల రుణమాఫీ చేయాలని కోరారు.జిల్లాలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు ఇబ్బడిముబ్బడిగా వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను అటాచ్ మెంట్ పేరుతో దౌర్జన్యాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్తి , ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని,రైతులు సన్న ఓడ్లకు 500/రూపాయల అదనపు ఇన్సెంటివ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.డిల్లీలో కేజ్రీవాల్ పై బిజేపి భౌతిక దాడులకు దిగడాన్ని ఆపార్టీ పిరికి చర్యగా అభివర్ణించారు.సమావేశం కేజ్రీవాల్ పై దాడులను ఖండించింది.జిల్లాలో ఆమ్ఆద్మీపార్టీ సభ్యత్వం క్యాంపెయిన్ చేపట్టాలని,పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని ఆప్ జిల్లా కమిటీ నిర్ణయించింది.ఈజిల్లాకమిటీ సమావేశం లో జిల్లా అద్యక్షులు స్వర్ణ సుబ్బారావు ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్ ఆప్ సోషల్ మీడియా ఇన్చార్జి సూర్యదేవర సంగమేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## నెహ్రూ యువ కేంద్రం జగిత్యాల ఆధ్వర్యంలో ఏక్ పెడు మా కె నామ్ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి మండలాధ్యక్షులు కట్ట మహేష్ !




**జగిత్యాలజిల్లా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల నల్లగుట్ట ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపున ఏక్ పెడు మా కె నమ్ ( అమ్మ పేరు మీద ఒక చెట్టు ) అనే కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి మండలాధ్యక్షులు కట్ట మహేష్ విచ్చేసి మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమం అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ పేరు మీద చెట్టు నాటడం చాలా సంతోషకరం అని అన్నారు అమ్మ మనల్ని జీవితాంతం ఎలా రక్షిస్తుందో అలాగే ఒక చెట్టు కూడా మనల్ని మన పర్యావరణాన్ని కాపాడుతుంది అని అన్నారు,తల్లి పేరుతో ఒక చెట్టు" అనేది మన మాతృభూమి మరియు ప్రకృతి పట్ల మనకున్న గౌరవం మరియు అంకితభావాన్ని తెలియజేసే ప్రయత్నం . తల్లి పేరు మీద ఒక చెట్టును నాటడం మరియు శాశ్వతమైన జ్ఞాపకశక్తిని సృష్టించడం ఈ ప్రచారం లక్ష్యం, ఇది పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా పచ్చదనం మరియు మరింత సుసంపన్నమైన భవిష్యత్తును నిర్మించడంలో దోహదపడుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు మహేష్ హరీష్ సంతోష్ అరవింద్ సన్నీ నితిన్ ఇర్ఫాన్ రాకేష్ సోను రాహుల్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## నిశ్చయతాంబూలాలు కి హాజరైన ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు



**పాలేరు, క్రైమ్ మిర్రర్ :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం ముత్యాపురం గ్రామంలో బొజ్జ సత్యం - వీర కుమారి దంపతుల కుమారుడు వివాహ నిశ్చయ తాంబూల శుభకార్యానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై నూతన వధూవరులు మనోహర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేగల రోశయ్య తీగ శ్రీను దేగల వేణు తోట రాం బ్రహ్మం తీగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి తాళం బీరువా పగలగొట్టి చోరీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధి లోని భవాని నగర్ లో ఇంటి తాళం బీరువా పగలగొట్టి చోరీకి పాల్పడ్డ గుర్తు తెలియని వ్యక్తులు వివరాల్లోకి వెళ్తే ఏనుగు నర్సిరెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి చిట్యాల భవాని నగర్ నివాసం ఉంటున్నారు ఆదివారం ఉదయం 8:30 గంటలకు ఆత్మకూరులో పెళ్లి ఉందని అతని కుటుంబ సభ్యులతో కలిసి పెళ్లికి వెళ్లడం జరిగింది తిరిగి అదే రోజు మధ్యాహ్నం రెండు గంటలకు సమయంలోఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం మరియు ఇంటి లోపలి బీరువా రెండో పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు వెండి మరియు బంగారు ఆభరణాలు వాటితో పాటు 11 వేల రూపాయలు, రెండు తులాలు బంగారం, 21 తులాల వెండి చోరీ చేయడం జరిగింది అదేవిధంగా వారి ఇంటి పక్కన కిరాయికి ఉంటున్న గుటోజ్జు క్రాంతి కుమార్, ఇంటి తాళం బీరువా పగలగొట్టి బంగారం మరియు ఆరువేల రూపాయల నగదు దొంగలించినట్టు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ధర్మ తెలిపారు

# ఫ్యూచర్ సిటీకి జర్నలిస్టుల విజిట్

**డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల ప్రత్యేక సందర్శన.**

**అక్కడ ఇంటి స్థలానికి ఆసక్తి చూపిన పాత్రికేయులు.**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.**

**ఆరు నెలల్లో ఇవ్వాలని విన్నపం**





హైదరాబాద్: డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) సభ్యులు వందలాది మంది ఆదివారం ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)ని ప్రత్యేకంగా సందర్శించారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో డీజేహెచ్ఎస్ సభ్యులు అక్కడ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నేడు ఫోర్త్ సిటీని సందర్శించిన జర్నలిస్టులు అక్కడి వాతావరణం పట్ల ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి, ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు దండ రామకృష్ణ, దేగ కుమార్, నాగరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయం తమకు ఆమోదయోగ్యమని స్పష్టం చేశారు. ఆరు నెలల్లోగా ఇచ్చేలా కసరత్తు చేయాలని ముఖ్యమంత్రికి డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి సూచించారు. హైదరాబాద్‌కు ఇది నాలుగో సిటీగా అభివృద్ధి అవుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అక్కడ అమెజాన్ డేటా సెంటర్ ఉందన్నారు.అలాగే.. స్కిల్ యూనివర్సిటీ, వరల్డ్ ట్రేడ్ సెంటర్ రాబోతున్నాయన్నారు. నెట్ జీరో వల్ల కాలుష్య రహిత ప్రాంతంగా ఉంటుందన్నారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి తదితర ప్రాంతాలకు ధీటుగా ఇది అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. అందువల్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్కడ ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గం కూడా రానున్నందున ప్రయోజనం ఉంటుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులంతా ఐకమత్యంతో ఉండాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున దాన్ని సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఫోర్త్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. అందుకోసం చొరవ చూపిన సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఆరో రౌండ్‌లో అరవింద్ చేతిలో అర్జున్ ఓటమి

చెన్నై గ్రాండ్‌మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో భారత నంబర్‌వన్, తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ ఇరిగేశి అర్జున్‌కు తొలి ఓటమి ఎదురైంది. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నీలో ఆదివారం జరిగిన ఆరో రౌండ్ గేమ్‌లో అర్జున్ 48 ఎత్తుల్లో భారత్‌కే చెందిన మరో గ్రాండ్‌మాస్టర్ అరవింద్ చిదంబరం చేతిలో అనూహ్యంగా ఓడిపోయాడు. అరవింద్ చేతిలో ఓటమితో అర్జున్ లైవ్ ర్యాంకింగ్స్‌లో 2801.8 పాయింట్లతో ప్రపంచ రెండో ర్యాంక్ నుంచి నాలుగో ర్యాంక్‌కు పడిపోవడం గమనార్హం. అమీన్–పర్హామ్ (ఇరాన్) మధ్య గేమ్ 37 ఎత్తుల్లో...మాక్సిమి వాచిర్ లాగ్రెవ్ (ఫ్రాన్స్)–అలెక్సీ సరానా (సెర్బియా) మధ్య గేమ్ 31 ఎత్తుల్లో... అరోనియన్ (అమెరికా)–విదిత్ (భారత్) మధ్య గేమ్ 64 ఎత్తుల్లో 'డ్రా'గా ముగిశాయి. ఎనిమిది మంది గ్రాండ్‌మాస్టర్ల మధ్య ఏడు రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతోంది. ఆరో రౌండ్ తర్వాత అర్జున్, అరోనియన్ 4 పాయింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలోఉన్నారు. అరవింద్, అమీన్ 3.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. ఈరోజు జరిగే చివరిదైన ఏడో రౌండ్ గేముల్లో లాగ్రెవ్‌తో అర్జున్‌బీ అరోనియన్‌తో అమీన్‌బీ విదిత్‌తో అలెక్సీబీ పర్హామ్‌తో అరవింద్ తలపడతారు.

# విజయాన్ని వదిలేశారు



## రెండో టి20లో భారత్ పరాజయం

### 3 వికెట్ల తేడాతో నెగ్గిన దక్షిణాఫ్రికా

### వరుణ్ మాయాజాలం వృథా

### సఫారీ జట్టును గెలిపించిన స్టబ్స్

### 13న మూడో టి20 మ్యాచ్

పోర్ట్ ఎలిజబెత్: భారత్ చేసింది 124/6. తక్కువ స్కోరే! దక్షిణాఫ్రికా ముందున్న లక్ష్యం 125. సులువైందే! కానీ భారత ఆఫ్ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (4%–0–17–%5) బిగించిన  ఉచ్చు సఫారీని ఓటమి కోరల్లో పడేసింది. ఈ దశలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ట్రిస్టన్ స్టబ్స్ (41 బంతుల్లో 47 నాటౌట్‌బీ 7 ఫోర్లు) చేసిన పోరాటం ఆతిథ్య జట్టును గెలిపించింది. ఆదివారం జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా 3 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచింది. దాంతో నాలుగు టి20ల సిరీస్‌లో రెండు జట్లు 1%–%1తో సమంగా నిలిచాయి. 13న సెంచూరియన్‌లో మూడో టి20 జరుగనుంది. మొదట భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 124 పరుగులు చేసింది.

హార్దిక్ పాండ్యా (45 బంతుల్లో 39 నాటౌట్‌బీ 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడాడంతే! అనంతరం లక్ష్యఛేదనకు దిగిన సఫారీ జట్టు 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసి గెలిచింది. కొయెట్జీ (9 బంతుల్లో 19 నాటౌట్‌బీ 2 ఫోర్లు, 1 సిక్స్) చేసిన కీలక పరుగులు, స్టబ్స్ పోరాటంతో దక్షిణాఫ్రికా పైచేయి సాధించింది.

**కష్టాలతో మొదలై...**

ఇన్నింగ్స్ మొదలైన తొలి ఓవర్లోనే జాన్సెన్ మూడో బంతికి సంజూ సామ్సన్ (0) క్లీన్‌బౌల్డయ్యాడు. తర్వాతి కొయెట్జీ ఓవర్ మూడో బంతికి అభిషేక్ శర్మ (4) కీపర్ క్యాచ్ నుంచి రివ్యూకెళ్లి బతికిపోయినా... మరో రెండు బంతులకే భారీ షాట్‌కు ప్రయత్నించి జాన్సెన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. దీంతో 5 పరుగులకే భారత్ ఓపెనర్లను కోల్పోయింది. ఈ కష్టాలు చాలవన్నట్లు కెప్టెన్ సూర్యకుమార్ (4) సిమ్‌లేన్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. 15 పరుగులకే టాపార్డర్ కూలిపోగా... పవర్‌ప్లేలో భారత్ 34/3 స్కోరు చేసింది. లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్స్ జోడీ ఠాకూర్ తిలక్ వర్మ (20 బంతుల్లో 20బీ 1 ఫోర్, 1 సిక్స్), అక్షర్ పటేల్ (21 బంతుల్లో 27బీ 4 ఫోర్లు) నిలదొక్కుకోకుండా మార్క్‌రమ్ చేశాడు. అతని బౌలింగ్‌లో తిలక్ షాట్ ఆడగా బుల్లెట్‌లా దూసుకొచ్చిన బంతిని మిల్లర్ గాల్లో ఎగిరి ఒంటిచేత్తో అందుకున్నాడు. అక్షర్ పటేల్ (21 బంతుల్లో 27బీ 4 ఫోర్లు) దురదృష్టవశాత్తూ రనౌటయ్యాడు.

పీటర్ వేసిన 12వ ఓవర్లో హార్దిక్ స్ట్రెయిట్ డ్రైవ్ ఆడగా... అది నేరుగా వెళ్లి నాన్%–%స్ట్రయిక్ ఎండ్‌లోని వికెట్లకు తగిలింది. ఈ లోపే బంతిని అడ్డుకోబోయిన పీటర్ చేతికి టచ్ అయ్యింది. అక్షర్ రీప్లే వచ్చేవరకు వేచిచూడకుండా పెవిలియన్ వైపు నడిచాడు. దీంతో 70 పరుగులకే టీమిండియా సగం వికెట్లను కోల్పోయింది. తర్వాత వచ్చిన రింకూ (9)ను పీటరే అవుట్ చేశాడు. రింకూ ఆడిన షాట్‌ను షార్ట్‌ఫైన్ లెగ్‌లో కొయెట్జీ అందుకున్నాడు.

ఎట్టకేలకు 17వ ఓవర్లో పాండ్యా బౌండరీతో జట్టు స్కోరు వందకు చేరింది. జాన్సెన్ వేసిన 18వ ఓవర్లో పాండ్యా 2 ఫోర్లు, ఒక సిక్స్ బాదాడు. చివరి రెండు డెత్ ఓవర్లను కొయెట్జీ, జాన్సెన్ చక్కగా నియంత్రించారు. పాండ్యా ఆఖరిదాకా క్రీజులో ఉన్నప్పటికీ కొయెట్జీ 19వ ఓవర్లో 3 పరుగులే ఇవ్వగా, జాన్సన్ ఆఖరి ఓవర్లో 6 పరుగులు వచ్చాయి.


**వరుణ్ తిప్పేసినా...**

సొంతగడ్డపై ప్రత్యర్థి స్వల్ప లక్ష్యమే నిర్దేశించినా... దక్షిణాఫ్రికా ఆపసోపాలు పడి గెలిచింది. హెండ్రిక్స్, కెప్టెన్ మార్క్‌రమ్ (3), జాన్సెన్ (7), క్లాసెన్ (2), మిల్లర్ (0)లను అవుట్ చేసిన వరుణ్ చక్రవర్తి ఆశలు రేపాడు. ఒక దశలో 64/3 వద్ద పటిష్టంగా కనిపించిన సఫారీ అంతలోనే వరుణ్ స్పిన్ ఉచ్చులో పడి 66 పరుగులకే 6 వికెట్లను కోల్పోయి ఓటమి ప్రమాదాన్ని తెచ్చుకుంది. కాసేపటికే సిమ్‌లేన్ (7)ను రవి బిష్ణోయ్ బౌల్డ్ చేయడంతో భారత్ శిబిరం ఆనందంలో మునిగితేలింది. 24 బంతుల్లో 37 పరుగులు చేయాల్సి ఉండగా, అర్ష్ దీప్ 17వ ఓవర్లో కొయెట్జీ 6, స్టబ్స్ 4 బాదారు. దీంతోనే సఫారీ జట్టు స్కోరు 100కు చేరింది. ఇక 18 బంతుల్లో 24 పరుగుల సమీకరణం వద్ద అవేశ్ బౌలింగ్‌కు దిగడంతో మ్యాచ్ స్వరూపమే మారింది. చెత్త బంతులేసిన అవేశ్ ఖాన్ రెండు ఫోర్లు సహా 12 పరుగులు సమర్పించుకున్నాడు. తర్వాతి ఓవర్ అర్ష్ దీప్ వేయగా స్టబ్స్ 4, 4, 0, 0, 4, 4లతో ఇంకో ఓవర్ మిగిలుండగానే మ్యాచ్‌ను ముగించాడు.

**సంక్షిప్త స్కోర్లు:**

**భారత్:** 20 ఓవర్లలో 124/6 (హార్దిక్ 39 నాటౌట్, అక్షర్ 27, పీటర్ 1/20, సిమెలానె 1/20)

**దక్షిణాఫ్రికా:** 19 ఓవర్లలో 128/7 (స్టబ్స్ 47 నాటౌట్, హెండ్రిక్స్ 24, వరుణ్ 5/17, బిష్ణోయ్ 1/21)




## గాఫ్‌దే డబ్ల్యూటీఏ టైటిల్

రియాద్ (సౌదీ అరేబియా): అమెరికా యువ టెన్నిస్ సంచలనం కోకో గాఫ్ రియాద్ వేదికగా జరిగిన ఉమెన్స్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యూటీఏ) టైటిల్‌ను గెలుచుకుంది. రియాద్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్స్‌లో 20 ఏండ్ల గాఫ్.. 3–6, 6–4, 7–6 (7/2)తో చైనా అమ్మాయి, పారిస్ ఒలింపిక్ చాంపియన్ అయిన కిన్వెన్ జెంగ్‌ను చిత్తుచేసి తొలిసారి టైటిల్ విజేతగా నిలిచింది. ఇరువురు తలో సెట్ గెలవగా ఒకదశలో గాఫ్ 0–2తో వెనుకబడింది. మూడో సెట్ టైబ్రేక్‌కు దారితీసింది. టైబ్రేకర్‌లో గాఫ్ అద్భుతమైన ఫోర్ హ్యాండ్ షాట్‌తో మూడో మ్యాచ్ పాయింట్ సాధించి టైటిల్‌ను సొంతం చేసుకుంది.

## 22 ఏండ్ల తర్వాత పాక్‌కు వన్డే సిరీస్

### మూడో వన్డేలోనూ ఆసీస్‌కు పరాజయం




పెర్త్: ఇటీవలి కాలంలో వరుస వైఫల్యాలతో పాటు జట్టులో విభేదాలతో ఇంటా బయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు ఆత్మవిశ్వాసాన్ని పెంచే సిరీస్ విజయం దక్కింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్న ఆ జట్టు మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–1తో గెలుచుకుని 22 ఏండ్ల తర్వాత ఆసీస్ గడ్డపై వన్డే సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన నిర్ణయాత్మక మూడో వన్డేలో పాకిస్థాన్ 8 వికెట్ల తేడాతో ఘనవిజయం సొంతం చేసుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా మరోసారి బ్యాటింగ్‌లో విఫలమై 31.5 ఓవర్లలో 140 పరుగులకే కుప్పకూలింది. సీన్ అబాట్ (30) టాప్ స్కోరర్. పాక్ పేసర్లు షహీన్ అఫ్రిది (3/32), నసీమ్ షా (3/54), హారీస్ రౌఫ్ (2/24) క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆసీస్‌ను దెబ్బతీశారు. అనంతరం ఛేదనను పాక్ 26.5 ఓవర్లలోనే పూర్తి చేసింది. ఓపెనర్లు సయీమ్ అయూబ్ (42), అబ్దుల్లా షఫీక్ (37) తొలి వికెట్‌కు 84 పరుగులు జోడించి పాక్ విజయాన్ని ఖరారు చేశారు. 2002 తర్వాత పాక్‌కు ఆసీస్‌లో ఇదే తొలి వన్డే సిరీస్ విజయం కాగా నూతన సారథి మహ్మద్ రిజ్వాన్ మొదటి సిరీస్‌తోనే చారిత్రాత్మక విజయాన్ని తన జట్టుకు అందించాడు. ఇరుజట్ల మధ్య ఈనెల 14 నుంచి బ్రిస్బేన్ వేదికగా టీ20 సిరీస్ మొదలుకానుంది.




# పాన్ కార్డ్ కొత్త రూల్.. డిసెంబర్ 31లోపు తప్పనిసరి!


ఆర్థిక మోసాలను అరికట్టేందుకు పాన్ కార్డుదారులందరికీ భారత ప్రభుత్వం కొత్త నిబంధనను ప్రవేశపెట్టింది. వచ్చే డిసెంబర్ 31 లోపు పాన్ కార్డులను ఆధార్ కార్డులతో లింక్ చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. లేకపోతే ఆయా పాన్ కార్డ్ డియాక్టివేట్ కావడంతోపాటు ఇతర సమస్యలకు దారి తీస్తుంది.పలు ఫిన్‌టెక్ సంస్థలు వినియోగదారు అనుమతి లేకుండానే కస్టమర్ ప్రొఫైల్‌లను రూపొందించడానికి వారి పాన్ సమాచారాన్ని ఉపయోగిస్తున్నాయి. దీంతో గోప్యతా సమస్యలతోపాటు ఆర్థిక మోసాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయకుండా నిరోధించే లక్ష్యంతో పాన్ ద్వారా వ్యక్తిగత వివరాల యాక్సెస్‌ను పరిమితం చేయాలని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదాయపు పన్ను శాఖను ఆదేశించింది.

**లింక్ చేయకపోతే ఏమౌతుంది?**

డిసెంబరు 31 లోపు ఆధార్ కార్డ్‌ని పాన్ కార్డ్‌తో లింక్ చేయకపోతే తీవ్ర పరిణామాలు సంభవించవచ్చు. రెండు కార్డ్‌లను లింక్ చేయడంలో విఫలమైతే పాన్ కార్డ్ డియాక్టివేట్ అవుతుంది. తదుపరి లావాదేవీలలో ఇబ్బందులను ఎదుర్కోవడమే కాకుండా దాన్ని మళ్లీ యాక్టివేట్ చేయడం కూడా కష్టం. ఆన్‌లైన్‌లో వ్యక్తిగత




డేటాను బహిర్గతం చేసేటప్పుడు డేటా గోప్యతా చట్టాల గురించి తెలుసుకోవడం, జాగ్రత్తగా ఉండటం ముఖ్యం.




## చెత్త సంపాదన రూ.2,364 కోట్లు
# ప్రశంసించిన మోదీ

కేంద్ర ప్రభుత్వం 'స్వచ్ఛత' ప్రచారాల ద్వారా స్క్రాప్‌ల (చెత్త) తొలగింపుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే కేవలం మూడేళ్ళలో ప్రభుత్వం ఏకంగా 2,364 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఈ విషయాన్ని కేంద్ర సహాయ మంత్రి 'జితేంద్ర సింగ్' సోషల్ మీడియాలో వెల్లడించారు. స్క్రాప్‌ల ద్వారా భారీ మొత్తాన్ని ప్రభుత్వానికి చేకూర్చడానికి సహకరించిన 'డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్' (%ఙూ××ు%)ను భారత ప్రధాని 'మోదీ' ప్రశంసించారు. జితేంద్ర సింగ్ పోస్ట్‌ను షేర్ చేస్తూ.. ప్రశంసనీయం! సమర్థవంతమైన నిర్వహణ, చురుకైన చర్యపై దృష్టి సారించడం ద్వారా గొప్ప ఫలితాలను సాధించారు. పరిశుభ్రత, ఆర్థిక వివేకం రెండింటినీ ప్రోత్సహిస్తూ.. సమిష్టి ప్రయత్నాలు స్థిరమైన ఫలితాలకు ఎలా దారితీస్తాయో ఇది చూపిస్తుందని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఫిజికల్ ఫైళ్లను తొలగించడం వల్ల 15,847 అడుగుల స్థలం ఖాళీ అయింది. దీని ద్వారా సుమారు రూ. 16,39,452 ఆదాయం లభించింద వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఫిజికల్ ఫైల్స్ ప్రతి ఏటా భారీగా పెరగడం వల్ల కార్యాలయాల్లో స్థలం కూడా నిండుతుంది. వీటన్నింటిని తొలగించడం వల్ల ఖాళీ స్థలం ఏర్పడమే కాకుండా.. ప్రభుత్వ ఖజానాకు డబ్బు చేరుతుంది.

## లాంచ్‌కు సిద్ధమవుతున్న 'మిఫా 9' ఇదే..





భారతదేశంలో అతి తక్కువ కాలంలో అధిక ప్రజాదరణ పొందిన కార్ల తయారీ సంస్థ ఎంజీ మోటార్ వచ్చే ఏడాది దేశీయ మార్కెట్లో 'మిఫా 9' ఎంపీవీ లాంచ్ చేయడానికి సిద్ధమవుతోంది. కాగా ఈ కారు విక్రయాలు 2025 మార్చిలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అంతకంటే ముందు 2025 జనవరిలో జరిగే భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రదర్శనకు రానున్నట్లు సమాచారం.ఎంజీ మిఫా 9 కారు 2023లోనే మొదటిసారి ఆటో ఎక్స్‌పోలో కనిపించింది. ఇది మార్కెట్లో లాంచ్ అయిన తరువాత కీయ కార్నివాల్‌కు ప్రత్యర్థిగా ఉండనుంది. ఈ కారు ఒట్టోమన్ సీట్లతో 7 సీటర్, 8 సీటర్ కాన్ఫిగరేషన్‌లలో లాంచ్ అవుతుందని తెలుస్తోంది.స్ప్లిట్ హెడ్‌ల్యాంప్ సెటప్, ఫ్రంట్ ఫాసియా అంతటా విస్తరించి ఉండే ఎల్ఈడీ డేటైమ్ రన్నింగ్ లైట్ ఉంటుంది. వెనుకవైపు ఎంపివి మధ్యలో లైట్ బార్‌తో వీ షేప్ ఎల్ఈడీ టైల్‌లైట్ సెటప్ ఉంటుంది. ఇది పవర్ స్లైడింగ్ రియర్ డోర్స్ పొందనున్నట్లు సమాచారం. ఈ కారు 2.0 లీటర్ పెట్రోల్, డీజిల్ మైల్డ్ హైబ్రిడ్ ఇంజిన్ ఆప్షన్స్ పొందుతుందని సమాచారం. కాగా కంపెనీ ఈ కారుకు సంబంధించిన చాలా విషయాలను అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## ఇక అందుబాటు ధరలో హీరో ఎలక్ట్రిక్ టూ-వీలర్లు



వాహనాల తయారీ దిగ్గజం హీరో మోటోకార్ప్ తమ ఎలక్ట్రిక్ టూ%-%వీలర్ల వ్యాపార విభాగాన్ని మరింత పటిష్టం చేసుకోవడంపై దృష్టి పెడుతోంది. వచ్చే కొద్ది నెలల్లో అందుబాటు ధరల్లో మరిన్ని మోడల్స్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. హీరో మోటోకార్ప్ సీఈవో నిరంజన్ గుప్తా ఈ విషయాలు తెలిపారు.'వచ్చే ఆరు నెలల్లో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) విభాగం చాలా సందడిగా ఉండబోతోంది. విడా శ్రేణికి సంబంధించి అందుబాటు ధరల్లో మోడల్స్‌ను కూడా ప్రవేశపెట్టబోతున్నాం' అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం విడా ఎలక్ట్రిక్ స్కూటర్ల ధరలు రూ. 1%-%1.5 లక్షల శ్రేణిలో (రాష్ట్రాలు ఇచ్చే సబ్సిడీలతో కలిపి) ఉన్నాయి. 230 నగరాలు, పట్టణాల్లో విడా స్కూటర్లను కంపెనీ విక్రయిస్తోంది. 32 రోజుల పాటు సాగిన పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి స్పందన కనిపించిందని, 11,600 యూనిట్లు విక్రయించామని గుప్తా వివరించారు.క్షేత్రస్థాయిలో భౌతికంగా సేల్స్, సర్వీస్ మౌలిక సదుపాయాలు ఉంటే కస్టమర్‌కి మరింత నమ్మకం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని ప్రాంతాల్లో కార్యకలాపాలు ఉండటం తమకు కలిసి వచ్చే అంశమని వివరించారు. ఈవీల విభాగంలో ధర, కస్టమర్ సర్వీసు అంశాలే దీర్ఘకాలికంగా ఏ కంపెనీకైనా కీలకం అవుతాయని పేర్కొన్నారు.


## రెండో ఆదాయంపై కన్నేసిన సినీతారలు
# అందరి చూపు అటువైపే..

దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి అనే చందాన.. సినీతారలు చాలా మంది రియల్ ఎస్టేట్, కమర్షియల్ రెసిడెన్షియల్స్ వంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నారు. ఈ జాబితాలో అమితాబ్ బచ్చన్, మనోజ్ బాజ్‌పేయి, సారా అలీ ఖాన్, కార్తీక్ ఆర్యన్, అజయ్ దేవగన్ మొదలైనవారు ఉన్నారు.ఆర్థిక నిపుణులు ప్రకారం.. మనిషి కేవలం ఒక ఆదాయ వనరుమీద మాత్రమే ఆధారపడకూడదు. ఆదాయం వచ్చే మరికొన్ని మార్గాలను ఎప్పటికప్పుడు అన్వేషించాలి. అవే కష్ట సమయాల్లో ఆదుకుంటాయి. ఈ సూత్రాన్ని సెలబ్రిటీలు మాత్రమే చాలామంది పాటిస్తున్నారు. వీరంతా కేవలం సినిమాల మీద మాత్రమే కాకుండా.. ఇతర ఆదాయాల మీద కూడా పెట్టుబడులు పెట్టి ఆర్జిస్తున్నారు.

2020 – 2024 మధ్య బాలీవుడ్ స్టార్ అమితాబ్ బచ్చన్ రియల్ ఎస్టేట్‌లో సుమారు రూ. 194 కోట్ల పెట్టుబడి పెట్టినట్లు సమాచారం. దీంతో రియల్ ఎస్టేట్‌లో అధిక పెట్టుబడిన వ్యక్తిగా అమితాబ్ అగ్రస్థానంలో నిలిచారు. ఈ తరువాత జాన్వీ కపూర్ (రూ. 169 కోట్లు), రణవీర్ సింగ్, దీపికా పదుకొనే ఫ్యామిలీ (రూ. 156 కోట్లు), అజయ్ దేవగన్ & కాజోల్ (రూ. 110 కోట్లు), షాహిద్ కపూర్ (రూ. 59 కోట్లు) కూడా రియల్ ఎస్టేట్‌లో భారీ పెట్టుబడులను పెట్టినట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

**రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడానికి కారణం ఏంటంటే?**

డబ్బు చేతిలో ఉన్నా.. బ్యాంకులో ఉన్న పెద్దగా ప్రయోజనం ఉండదు. అభివృద్ధి చెందుతున్న రంగాల్లో పెట్టుబడులుగా ఇన్వెస్ట్ చేస్తే.. రెండింతలు, మూడింతల లాభాలు కూడా వస్తాయి. అయితే ఇన్వెస్ట్ చేసేముందు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఆదమరిస్తే మోసపోవడం ఖాయం. 2021లో ఒక ఎకరా భూమిని రూ. 25 లక్షల నుంచి రూ. 50 లక్షల మధ్య ధరతో కొనుగోలు చేసిన భూమి, మూడేళ్ళ తరువాత 15 రేట్లు పెరిగిందని.. దాని విలువ రూ. 5 కోట్లకు చేరిందని 'హౌస్ ఆఫ్ అభినందన్ లోధా' (%ఎశీూదీూ%) ఛైర్మన్ 'అభినందన్ లోధా' ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ధరల పెరుగుదల అనేది ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. అన్ని చోట్లా 15 రేట్లు లాభాలు వస్తాయనుకోవడం పొరపాటే. కానీ రియల్ ఎస్టేట్‌లో తప్పకుండా లాభాలు వస్తాయని మాత్రం నిపుణులు చెబుతున్నారు.


## కంపెనీ దురాశే.. ఉద్యోగుల తొలగింపు: శ్రీధర్ వెంబు ట్వీట్ వైరల్

కరోనా సమయంలో చాలా కంపెనీలు ఆర్థికంగా నష్టపోవడంతో.. ఉద్యోగులను తొలగించడం ప్రారంభించాయి. అయితే ఇప్పుడు సంస్థలు ఆర్థికంగా కుదుటపడుతున్నాయి, లాభాలను ఆర్జిస్తున్నాయి. ఇలాంటి సమయంలో కూడా ఉద్యోగుల తొలగింపులు జరుగుతూనే ఉన్నాయి. దీనిపైన మల్టీ నేషనల్ టెక్నాలజీ కంపెనీ.. జోహో ఫౌండర్ 'శ్రీధర్ వెంబు' కీలక వ్యాఖ్యలు చేశారు.100 కోట్ల రూపాయల క్యాష్ ఉన్న కంపెనీకి.. వార్షిక ఆదాయం 1.5 రెట్లు



కంటే ఎక్కువ వచ్చింది. ఇప్పటికీ 20 శాతం లాభాలను గడిస్తోంది. మూడో త్రైమాసికంలో ఏకంగా రూ.18 కోట్ల ఆదాయం వచ్చింది. అంతే కాకుండా రూ. 40కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేయడానికి కూడా సంస్థ సిద్ధమైంది. ఇంత లాభాలతో ముందుకు సాగుతున్న కంపెనీ.. ఉద్యోగులలో 12 నుంచి 13 శాతం తొలగింపులు చేపట్టడం అంటే.. ఇది పెద్ద దురాశే అని శ్రీధర్ వెంబు తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న 'ప్రెష్‌వర్క్స్' కంపెనీని ఉద్దేశించి శ్రీధర్ వెంబు ఈ వ్యాఖ్యలను చేసినట్లు తెలుస్తోంది. ఈ సంస్థ కొన్ని రోజుల క్రితమే సుమారు 660 మంది ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది

## పెర్రీ చనిపోయిన ఇల్లు.. రూ.71 కోట్ల?కు కొన్న భారతీయ మహిళ



ప్రముఖ అమెరికన్-కెనడియన్ నటుడు, ప్రఖ్యాత టీవీ సిరీస్ 'ఫ్రెండ్స్' స్టార్ మాథ్యూ పెర్రీ ఇంటిని భారత్‌కు చెందిన ఓ మహిళ కొనుగోలు చేశారు. అది కూడా రూ.71 కోట్లు పెట్టి మరీ కొన్నారు. పెర్రీ కెటామైన్ డోస్ ఎక్కువై ఆ ఇంట్లోనే తుది శ్వాస విడిచారు.సాధారణంగా భారతీయులు.. ఎవరైనా ఇంట్లో చనిపోతే ఆ ఇల్లు కొనడానికి ఇష్టపడరు. కానీ భారతీయ మూలాలున్న అనితా వర్మ-లాలియన్ లాస్ ఏంజిల్స్‌లోని మాథ్యూ పెర్రీ విల్లాను కొనుగోలు చేశారు. అక్కడ ఆయన గతేడాది అక్టోబర్‌లో హాట్ టబ్‌లో చనిపోయారు.

**పెర్రీ జ్ఞాపకాలకు గౌరవం**

పెర్రీ జ్ఞాపకాలు, సానుకూల అంశాలను గౌరవించాలనే ఉద్దేశంతో ఈ ఇంటిని కొనుగోలు చేసినట్లు అనితా వర్మ చెబుతున్నారు. హిందూ మతాన్ని ఆచరించే ఆమె అక్కడ పూజలు చేయించారు. ఆ పూజా కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

**ఎవరీ అనితా వర్మ?**

భారతీయ మూలాలున్న అనితా వర్మ-లాలియన్ క్యామెల్‌బ్యాక్ ప్రొడక్షన్స్ అనే ఫిల్మ్ ప్రొడక్షన్ కంపెనీని స్థాపించారు. వర్మ-లాలియన్ అరిజోనాలో ప్రసిద్ధ వాణిజ్య రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ కూడా. ఆమె తన కుటుంబ వ్యాపారమైన వర్మలాండ్‌ను విడిచి అరిజోనా ల్యాండ్ కన్సల్టింగ్‌ను ప్రారంభించారు. కాగా ఇక ఇంటి విషయానికి వస్తే అనితా వర్మ 8.5 మిలియన్ డాలర్లు (సుమారు రూ.71 కోట్లు) పెట్టి కొనుగోలు చేశారు. ఇదే ఇంటిని పెర్రీ 2020లో 6 మిలియన్ డాలర్లకు కొన్నారు.

## రూ.6కే అన్‌లిమిటెడ్.. బీఎస్ఎన్ఎల్‌లో బెస్ట్ ప్లాన్




ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్.. తన చవక రీచార్జ్ ప్లాన్‌లతో ప్రైవేట్ టెలికాం కంపెనీలకు నిద్రలేకుండా చేస్తోంది. ఈసారి రోజుకు రూ. 6 ఖర్చుతోనే అపరిమిత కాలింగ్, 2జీబీ డేటాను అందించే అద్భుతమైన ప్లాన్‌ను తీసుకొచ్చింది. అది ఏ ప్లాన్.. ఎన్ని రోజులు వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఏంటి అన్నవి ఇక్కడ తెలుసుకుందాం ఇటీవల, ప్రైవేట్ టెలికాం కంపెనీలు తమ ప్రీపెయిడ్ ప్లాన్‌ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. కానీ ప్రభుత్వ టెల్కో అయిన బీఎస్ఎన్ఎల్ మాత్రం రీఛార్జ్ ప్లాన్‌ల ధరల్లో ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో ఖరీదైన టారిఫ్ ప్లాన్‌లను భరించలేని లక్షల మంది వినియోగదారులు ఆయా కంపెనీలను వీడి బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. కొత్త వినియోగదారులను ఆకర్షించడానికి, పాత యూజర్లను ఆకట్టుకునేందుకు బీఎస్ఎన్ఎల్ కొత్త ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఇందులో భాగంగా రోజుకు 6 రూపాయల కంటే తక్కువ ధరతో అపరిమిత కాలింగ్, 2%+దీ% డేటా, ఇతర అనేక ప్రయోజనాలను అందించే ప్లాన్ అందిస్తోంది. ఇది ఏడాదికిపైగా సుదీర్ఘ వ్యాలిడిటీని అందిస్తుంది. తరచుగా రీఛార్జ్ చేసే టెన్షన్‌ను తొలగిస్తుంది.

**ప్లాన్ వివరాలు**

ఈ ప్లాన్ ధర రూ. 2399. దీని వ్యాలిడిటీ 395 రోజులు. రోజు ప్రకారం చూస్తే రూ. 6 కంటే తక్కువ ఖర్చుతో అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. బడ్జెట్ విభాగంలో ఈ ప్లాన్ చాలా అద్భుతంగా కనిపిస్తోంది. ఇందులో అపరిమిత కాలింగ్, రోజువారీ 2%+దీ% డేటా, 100 ఎస్ఎంఎస్‌లు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. ఒక్క సారి రీఛార్జ్ చేస్తే నాన్‌స్టాప్ ఇంటర్నెట్, కాలింగ్‌ని ఆస్వాదించవచ్చు.

# పరారీలో సినీ నటి కస్తూరి.. సమన్లు జారీ చేసిన పోలీసులు



చెన్నైలో నటి కస్తూరి తెలుగు వారిపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆమెపై కేసులు నమోదు అయ్యాయి. దీంతో ప్రస్తుతం ఆమె పరారిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, తెలుగు గడ్డ తనకు మెట్టినిల్లు అని, తెలుగు ప్రజలను తాను కించపరిచే విధంగా మాట్లాడలేదని చెబుతూనే క్షమాపణ కూడా కస్తూరి చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలను డిఎంకే పార్టీ నేతలే తప్పుగా ప్రచారం చేశారని వారిపై ఆమె ఫైర్ అయింది. దీంతో ఆ పార్టీ నేతలే తనను టార్గెట్ చేస్తున్నారని కూడా ఆమె చెప్పింది. కస్తూరి చేసిన వ్యాఖ్యలతో చెన్నై,మదురై వంటి ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. దీంతో సమన్లు జారీ చేసేందుకు కస్తూరి ఇంటికి పోలీసులు వెళ్లారు. అయితే, తన ఇంటికి తాళం వేసి ఉందని పోలీసులు తెలుపుతున్నారు. ప్రస్తుతం ఆమె ఫోన్ కూడా ఆఫ్ చేసి ఉందని సమాచారం. కేసుల భయంతో ఆమె పరారీలో ఉన్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే, ఈ కేసుల విషయంలో ఆమె ఒక లాయర్‌ను సంప్రదించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

# రెండుసార్లు నా హృదయం ముక్కలైంది

## రిలేషన్‌షిప్ స్టేటస్‌పై తమన్నా

ఇంటర్నెట్‌డెస్క్: రిలేషన్‌షిప్‌లో తాను కూడా కొన్ని చేదు అనుభవాలు ఎదుర్కొన్నానని నటి తమన్నా చెప్పారు. టీనేజ్‌లోనే తొలిసారి ప్రేమలో పడ్డానని.. కొన్ని కారణాలతో అది వర్కౌట్ కాలేదని తెలిపారు. తన జీవితంలో రెండు బ్రేకప్స్ ఉన్నాయని వివరించారు."ఇప్పటివరకూ రెండు సార్లు నా హృదయం ముక్కలైంది. ఆ సమయంలో నాకెంతో బాధగా అనిపించింది. టీనేజ్‌లో ఉన్నప్పుడే తొలి హార్ట్‌బ్రేక్ ఎదుర్కొన్నాను. ఒక వ్యక్తి కోసం నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని.. కొత్త విషయాలు అన్వేషించాలనేది నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలవలేదు. ఆ తర్వాత మరో వ్యక్తితో కొంతకాలం రిలేషన్‌లో ఉన్నా. అయితే.. అతడు నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉండదు. అలాంటి వ్యక్తితో బంధాన్ని కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమైంది. అలా అది కూడా ముగిసిపోయింది" అని తమన్నా తెలిపారు. అనంతరం ఆమె రాజమౌళితో వర్క్ చేయడంపై స్పందిస్తూ.. "బాహుబలి' కోసం నేను రాజమౌళితో కలిసి పని చేశాను. అద్భుతమైన వ్యక్తి. కమర్షియల్ చిత్రాల్లోనూ భావోద్వేగాలను కీలకంగా చూపిస్తారు. మూగజీవాలు-మనుషుల మధ్య ఉండే ఎమోషన్స్‌నూ చక్కగా తెరపైకి తీసుకువస్తారు. కథ చెప్పే విధానం బాగుంటుంది. ఆయన ప్రీ ప్రొడక్షన్ మరో స్థాయిలో ఉంటుంది. సీన్ ఏదైనా సరే.. నటీనటుల కంటే ముందు ఆయనే రిహార్సల్స్ చేస్తారు. 'బహుబలి'లో కొన్ని సన్నివేశాల్లో నేను విల్లు పట్టుకుని కనిపిస్తా. ఆ సీన్స్‌లో ఎలా యాక్ట్ చేయాలో ఆయనే నాకు వివరించి చెప్పారు" అని తెలిపారు. దక్షిణాది చిత్రాల్లో ఎక్కువగా ఎమోషన్స్ ఉంటాయని.. భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారు సినిమా కథలు రాస్తారన్నారు. అనుకున్న కథను పూర్తిస్థాయిలో స్క్రీన్‌పైకి తీసుకువచ్చేందుకు కష్టపడతారని కొనియాడారు. దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ వరుస ప్రాజెక్ట్‌లు చేస్తున్నారు తమన్నా. 'స్త్రీ 2'లో స్పెషల్ సాంగ్ చేశారు.





# ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నా: విద్యాబాలన్

ముంబయి: బాలీవుడ్ నటి విద్యాబాలన్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'భూల్ భూలయ్యా 3' (%దీప్త్రశీశ్రీ దీప్త్రబశ్రీఖఱఋఖ% 3). హారర్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో మంజులిక పాత్రలో నటించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో విద్యాబాలన్ సినిమా విశేషాలను పంచుకున్నారు. "ప్రేక్షకులు మా చిత్రాన్ని విశేషంగా ఆదరిస్తున్నందుకు సంతోషంగా ఉంది. నా కెరీర్‌లో ఇదే బిగ్గెస్ట్ సక్సెస్. ఇలాంటి విజయం కోసం ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్నా. 'భూల్ భూలయ్యా' ఫ్రాంఛైజీలో భాగం అవుతానని.. మరోసారి మంజులిక పాత్ర పోషిస్తానని అస్సలు ఊహించలేదు. ఎన్నో ఏళ్లు అయినప్పటికీ ప్రేక్షకులు ఆ పాత్రను ఇంకా ఆదరిస్తున్నారు. నా ఆనందాన్ని మాటల్లో వర్ణించలేను" అని విద్యాబాలన్ తెలిపారు. మాధురీ దీక్షిత్‌తో కలిసి ఓ పాటకు డ్యాన్స్ చేయడంపై స్పందించారు. "నేనేమీ గొప్ప డ్యాన్సర్‌ని కాదు. మాధురీ దీక్షిత్ లాంటి డ్యాన్స్ ఐకాన్‌తో కలిసి సాంగ్ చేయాల్సి వచ్చినప్పుడు ఎంతో కష్టపడాలి. సెట్‌లోకి అడుగుపెట్టాక ఎప్పుడూ ఒత్తిడికి లోను కాలేదు. ఆమెతో సరితూగేలా డ్యాన్స్ చేయలేనని నాకు తెలుసు. కాకపోతే నా రోల్‌కు న్యాయం చేశా. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం దక్కుతుంది" అని చెప్పారు.2007లో అక్షయ్‌కుమార్ హీరోగా 'భూల్ భూలయ్యా' రూపుదిద్దుకుంది. ఇందులో మంజులిక పాత్ర పోషించారు నటి విద్యాబాలన్. ఈ కాన్సెప్ట్‌ను ఆధారంగా చేసుకుని కార్తిక్ ఆర్యన్ హీరోగా 2022లో 'భూల్ భూలయ్యా 2' విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పుడు 'భూల్ భూలయ్యా 3' విడుదలైంది. అనీస్ బజ్మీ దర్శకత్వం వహించారు. త్రిప్తి డిమ్రి కథానాయికగా నటించారు. విద్యాబాలన్, మాధురీ దీక్షిత్ వంటి అగ్ర తారలు కీలక పాత్రల్లో కనిపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూలు చేసినట్లు అంచనా.

# ఇదే సౌండ్ నార్త్ ఇండియా మొత్తం వినపడాలి: రామ్‌చరణ్



రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ డ్రామా 'గేమ్ ఛేంజర్' కియారా అద్వానీ కథానాయిక. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ సందర్భంగా శనివారం టీజర్ విడుదల వేడుకను లఖ్‌నవూలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామ్‌చరణ్, కియారా అద్వాణీ, ఎస్‌జే సూర్య, అంజలి, నిర్మాత దిల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్‌చరణ్ మాట్లాడుతూ.. మూవీని ఉత్తరాది ప్రేక్షకులు ఎంతో ఆదరించారని అన్నారు. 'గేమ్ ఛేంజర్'ను కూడా ఇలాగే ఆదరించాలని మీరు చూపిస్తున్న, ప్రేమ, అభిమానాలు నార్త్ ఇండియా మొత్తం వినపడాలని కోరారు. తన అభిమానులను కలుసుకోవడానికి మరో వేదిక ఉందని, అప్పుడు అందరినీ కలవనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ తన కెరీర్‌లో చేయని సరికొత్త పాత్రను 'గేమ్ ఛేంజర్'లో చేస్తున్నట్లు నటి అంజలి తెలిపారు. ఇదొక ఛాలెంజింగ్ పాత్ర అని పేర్కొన్నారు. ఇక మూవీ విషయానికొస్తే రామ్‌చరణ్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించనున్నట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. శంకర్ ఇప్పటివరకూ టచ్ చేయని సబ్జెక్ట్‌తో రానున్నట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఆయన గత చిత్రాలకు ఏమాత్రం తీసిపోని విధంగా భారీదనం ప్రతి సన్నివేశంలోనూ కనిపిస్తోంది. ఇక తమన్ స్వరాలు సమకూర్చిన ఈ మూవీలో ఇప్పటికే విడుదల చేసిన 'జరగండి..', 'రా మచ్చా మచ్చా' పాటలు ట్రెండ్ అవుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 10న 'గేమ్ ఛేంజర్' విడుదల కానుంది. శ్రీకాంత్, ప్రకాశ్‌రాజ్, నాజర్, సముద్రఖని, జయరామ్, నవీన్ చంద్ర, సునీల్, సత్య తదితరులు నటిస్తున్నారు.

# అల్లు అర్జున్‌కు రష్మిక సిల్వర్ కానుక



హైదరాబాద్: 'పుష్ప ది రూల్‌తో అలరించేందుకు సిద్ధమయ్యారు నటుడు అల్లు అర్జున్ (%యూశ్రీశ్రీబ ూతీయబఅ%) నటి రష్మిక . ఈ నేపథ్యంలో దీపావళి కానుకగా రష్మిక తనకు ప్రత్యేక కానుక పంపించినట్లు అల్లు అర్జున్ తెలిపారు. "వెండి కానుకగా అందుకుంటే ఆ వ్యక్తికి అదృష్టం వరిస్తుందని మా అమ్మ చెప్పారు. ఈ వెండి వస్తువు, స్వీట్స్ తప్పకుండా మీకు మరెంతో లక్, పాజిటివిటీ, ప్రేమ అందిస్తాయని నమ్ముతున్నా" అనే సందేశాన్ని ఆమె పంపించారు. ఈ నోట్‌ను షేర్ చేస్తూ.. "థాంక్యూ మై డియర్.. ఇప్పుడు మరెంతో అదృష్టం కావాలి" అని అల్లు అర్జున్ రాసుకొచ్చారు. దీనిపై రష్మిక స్పందిస్తూ.. "బాక్సాఫీస్ వద్ద 'పుష్ప' తప్పకుండా రూల్ చేస్తుంది. మన కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుంది. ప్రేక్షకులు మన శ్రమను గుర్తిస్తారు. ఆ విషయంలో నేను ఎంతో నమ్మకంతో ఉన్నా" అని పేర్కొన్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో సుకుమార్ దర్శకత్వంలో 'పుష్ప ది రైజ్' పేరుతో తొలి భాగం 2021లో విడుదలైంది. పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్ ఊరమాస్ యాక్షన్, శ్రీవల్లిగా రష్మిక నటన సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూలీ స్థాయి నుంచి ఎర్రచందనం సిండికేట్‌ను శాసించే స్థాయికి పుష్ప ఏవిధంగా ఎదిగాడనే విషయాలను పార్ట్ 1లో చూపించారు. దీనికి కొనసాగింపుగా 'పుష్ప ది రూల్' సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి. డిసెంబర్ 5న ఇది రిలీజ్ కానుంది. ఈసినిమాలో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను ఎంపిక చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.